# ఈ శిక్ష నాకే

ఉమా ప్రసాద్



గదిలోంచి హృదయ విదారకంగా ఏడుపు. వెంటనే కొన్ని నిముషాలు ఆగి కేకలు వినిపించి ఉలిక్కిపడి లేచాను. రాత్రంతా మెలకువగానే వుండి తెల్లవారుతుందనగా మాగన్నుగా నిద్ర పట్టింది.

మంచినీళ్ళ గ్లాసు కాబోలు గోడకు విసిరికొట్టిన చప్పుడయింది. మంచం మీదనుండి లేచి అటు వెళ్ళటానికి మనస్సంగీకరించలేదు. ఆ భయానక దృశ్యం చూచి ఓర్చుకోలేడు తను. వెళ్ళకుండా, చూడకుండా వుండలేను. ఎలా ?

అంతలో తలుపు గడి తీసిన చప్పుడు అయి తలుపులవంకే చూస్తూ కూర్చున్నాను. విజ్జీ అమ్మ రావటంచూసి తప్పుచేసినవాడిలా ముఖంప్రక్కకు తిప్పుకున్నాను.

ఆవిడ దగ్గరగా వచ్చి నిలబడి "బాబూ ! మళ్ళీ వచ్చింది. అసలు పట్టుకోలేకుండా వున్నాను. ఏం చేద్దామంటావు ?" అంది.

ఆవిడ చివర అన్న ప్రశ్న నా గుండెల్లో సూటిగా గుచ్చుకుంది. 'ఏం చేద్దామంటావు ?' అన్న ప్రశ్న. నువ్వే దోషివి ! ఏం చేసుకుంటావో చేసుకో ! అన్నట్లుగా ధ్వనించింది.

లేచి నిలబడుతూ "నన్ను రమ్మంటారా ?" అన్నాను.

ఆవిడ ఆ మాట వింటూనే కంగారుపడిపోతూ "అయ్యో ! వద్దుబాబూ ! నువ్వు కన్పిస్తే మరీ రెచ్చిపోతుంది. చప్పున వెళ్ళి డాక్టర్‌ని పిల్చుకు రా బాబూ !" అంటున్న ఆవిడ వంక బాధగా చూశాను.

నా కళ్ళల్లో భావాల్ని తేలిగ్గా తెలుసుకున్న ఆవిడ "ఏంచేస్తాం బాబూ ప్రారబ్ధం. చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత మహదేవా అని ! ఏమను కొని ఏం లాభంలేదు నాయనా !" అంటూ మెల్లిగా వెళ్ళిపోయింది ఆవిడ.

వెంటనే తలుపులు మూసుకున్నాయి.

విజ్జి కూడా ఇలాగే తన హృదయంలోంచి నన్ను నెట్టి తన హృదయ కవాటాలు మూసేసు కున్నదా ?' అనుకున్నాను.

వికలమయిన మనసుతో భారంగా బాత్రూమ్ లోకి దారితీశాను. బ్రష్. పేస్టు తీసుకుంటుంటే పెళ్ళయినప్పట్నుంచి తనిలా బ్రష్‌మీద పేస్టు వేసుకోవటమనేది మర్చిపోయాడు. అనుక్షణం తనవెనుక నీడలా అంటిపెట్టుకుని తిరుగుతూ తన జీవితంలోకి దేవతలా ప్రవేశించిన విజ్జీ, తనను ఏ ఒక్క పనీ చేసుకోనిచ్చేది కాదు.

ఒకరోజు తను -"విజ్జీ ! నువ్విలా ప్రతిదీ చేస్తుంటే నేను మరీ సోమరిపోతులా తయారవు తాను. కొన్ని రోజులకు నువ్వు విసుక్కుంటావు" అన్నాడు చాలా సీరియస్‌గా.

" ఆ భయమేమీ అక్కర్లేదు లెండి. మీ రెంత సోమరిపోతులా తయారయినా విసుక్కోనని హామీ పత్రం రాసిస్తాను కావాలంటే" అంది విజ్జీ చిలిపిగా నవ్వుతూ.

అలాంటి చిలిపి చూపుల్తో కవ్విస్తూ. అనురాగ పూరితమైన కళ్ళలో ఆరాధనను కురిపిస్తూ అను క్షణం తనను కంటికి రెప్పలా అపురూపంగా చూసుకున్న విజ్జి యీనాడు తనను చూడటానిక్కూడా నిరాకరిస్తోంది. తనను చూస్తూనే కళ్ళల్లో అగ్ని జ్వాలలు ప్రజ్వరిల్లచేస్తోంది.

జీవితమంతా విజ్జి అనురాగ నావలో తాను ప్రయాణం చేస్తాడని, ఆ రంగు రంగుల యథార్థ కల చెరిగిపోదని, ప్రాణ ప్రదమైన విజ్జి తనకు దూరంగా వుండలేదని ఊహించాడు. తన వూహలు. తనకోరికలు, తన ఆశలు ఇలా తారు మారు అయ్యాయి.

"భగవాన్ ! ఎందుకింత కఠినంగా నన్ను శిక్షిస్తున్నావయ్యా !"

టవల్‌తో ముఖం తుడుచుకుంటూ గదిలోకి వచ్చాను.

దుమ్ము అంటే తెలియని ఫర్నిచర్‌తో. నలగని దుప్పటితో విజ్జి చేతుల్లో శోభాయమానంగా వుండే ఆ గది. మటిపేరుకు పోయిన ఆ కుర్చీలు. నల్లగా మాసిన గుడ్డలు. ఒకమూల సిగరెట్ పీకలు, మరొక మూల చెప్పులు, బూట్లు గుట్ట పడి చూడటానిక్కూ ఎంతో అసహ్యమనిపించింది.

బట్టలు వేసుకుని బయటకు వెళ్ళబోతూ ... గది ముందు ఆగి మెల్లిగా తలుపు తట్టాను.

రెండుక్షణాలకు విజ్జి అమ్మ తలుపు తీసింది "ఎలా వుందండీ ?" అన్నాను నిర్లిప్తతతో.

"ఇందాక టంత ఉధృతం లేదు బాబూ" అంటూ బయటకు వెళ్ళే నన్ను హాంలో వున్న నా... చూచి, "అదేమిటి, కాఫీ తాగకుండా వెళ్తున్నారు" అంటూ వడివడిగా వంటింట్లోకి దారితీసిందా...

నా పరిస్థితికి నవ్వొచ్చింది. కాఫీ తాగా... మర్చిపోయాను. ఒక్క క్షణం ముఖం కడి... వెంటనే విజ్జి కాఫీ తేవటం ఆలస్యమయితే అ... కూర్చునేవాడ్ని.

భారంగా మూసుకుపోతున్న కనురెప్పల్ని ఎ... పక్కకు తిరిగి పడుకున్న విజివంక చూసాను.

నిశ్శబ్దంగా పడుకున్నది. అంటే పూర్తిగా తగ్గిపోయిందన్నమాట.

మెల్లిగా గడప దాటి మంచం దగ్గరగా వెళ్ళి చివరగా కూర్చున్నాను. సున్నితంగా విజ్జి తలమీద చేయివేసి నిమిరాను.

మెల్లిగా కళ్ళు తెరిచి చూచింది. వెంటనే కళ్ళు మూసేసుకుంటూ "ఇంకా ఆఫీసు టయిమవలేదా?" అంది సహజంగా. కాని ఆ మాటల్లో అప్యాయత లేదు ఏదో తప్పని సరిగా మాట్లాడా అన్నంత కరుగ్గా వున్నాయి.

దెబ్బతిన్నట్లుగా చెయ్యి దగ్గరకులాక్కున్నాను. అంటే నా రాకకూడా విజ్జికి కంటకంగా ఉందన్న మాట. "విజ్జీ! నేనేం చేశానని నాకీ శిక్ష విజ్జీ?' అని అడగాలన్పించింది. కాని డాక్టర్ మాటలు చెవుల్లో రొదచేశాయి. భారంగా ఊపిరి పీలుస్తూ బయటకు నడిచాను.

రోడ్డుమీద నడుస్తున్నానే కాని పరిసరాలు మర్చిపోయాను. యాంత్రికంగా నడుస్తున్న నాకు గడిచిపోయిన సుందర స్వప్నాలు, భయంకర సన్నివేశాలు కళ్ళల్లో కదలాడసాగాయి

ఏరి కోరి, వలచి వలపించుకుని చేసుకున్నాను విజ్జిని తను. విజ్జి సాహచర్యంలో ఏనాడూ ఎరుగని ఆనందపు అంచుల్లో ప్రయాణం చేశాను. నా జీవితంలో ప్రవేశించిన కొన్ని రోజులకే విజ్జి లేకపోతే తనకు జీవితమే లేదన్నంత ప్రగాఢ నమ్మకాన్ని కలుగచేసింది.

ఆ రోజు — తనకు బాగా జ్ఞాపకం. ఆరోజు తను, విజ్జి సరదాగా అలా టాంక్‌బండ్ మీదుగా వెళ్తున్నారు.

లేత నీలి దుస్తుల్లో భుజాల చుట్టూ షాల్ కప్పుకుని నడుస్తున్న విజ్జివంక అలానే చూడాలన్పిస్తోంది. ఆ అందమంతా నేనెంత అదృష్టం చేసుకుంటే లభించిందోకదా నని గర్వంగా హృదయం సముద్రంలా పొంగింది.

అలా మాట్లాడుకుంటూ నడుస్తున్న వాళ్ళం హఠాత్‌గా విజ్జి చూపులు ఒకచోట ఆగిపోవటం నన్ను ఆశ్చర్యపరిచింది. విజ్జిని అలా ఆపేసిన ఆ దృశ్యం ఏమిటా అని నేనూ అటు చూశాను. భార్యాభర్తలిద్దరూ పాపను చెరొక చెయ్యి పట్టుకు నడిపిస్తూ మురిసిపోతూనవ్వుకుంటూ మాకు ఎదురు వస్తున్నారు.

నవ్వుకున్నాను, విజ్జి యీ లోకంలోనే లేదు. పరవశంగా ఆ పాపవంకే చూడసాగింది.

మెల్లిగా మోచేత్తో తట్టాను. మా ప్రక్కగా వెళ్ళిపోతున్న ఆ జంటను, పాపను అలా వెనక్కి తిరిగి చూస్తూనే వుంది విజ్జి.

వున్నట్టుండి హఠాత్‌గ సంబరంతో "అబ్బ! పాప చూడండి. ఎంత ముద్దుగా వుందో. ఆ గులాబీ రంగు ఛాయ, ఆ ఎర్రటి గౌనుతో ఎంత ముచ్చటగా అమ్మ, నాన్న చెయ్యి పట్టుకుని నడుస్తోందో" అంది చిన్న పిల్లలా.

అసలు తనకు చిన్నపిల్లలంటే అంత ముద్దు లేదు, అందులో, అంటే విజ్జి అన్న మాటల్లో అతిశయం ఎక్కువగా వున్నట్టనిపించింది.

విజ్జి మాటలు తేలిగ్గా కొట్టిపారేస్తున్నట్లుగా "ఆ! పోదూ! ఇలా జంటగా నడచే ఆనందంలో అది ఎన్నో వంతు." అన్నాను అతి నిర్లక్ష్యంగా.

విజ్జి దెబ్బ తిన్నట్లుగా చివుక్కున తన కళ్ళల్లోకి చూచింది. అపుడపుడే ముసురుకుంటున్న ఆ నల్లటి చీకటిలో విజ్జి నడుం చుట్టూ చెయ్యి వేసి దగ్గరకు లాక్కుంటూ "పిల్లలుంటే ఇంత ఆనందం వుండదు డియర్! హాయిగా నువ్వూ, నేనూ చాలు" అన్నాను పరవశంగా మత్తుతో.

విజ్జిలో చలనం లేదు. ఇంటికొచ్చేంత వరకూ ఏదో ఆలోచిస్తూనే మౌనంగా గడిపింది

ఆ తర్వాతనుండీ తను పరీక్షగా గమనించేవాడు విజ్జిని. పిల్లల్ని చూస్తే చాలు బొమ్మల్ని చూచి కేరింతాలు కొట్టే పసిపాపలా తెగ సంబర డిపోయేది. ఆమె వూహలు, కోరికలు పసిపాపల చుట్టూ అలుకునేవి. ఇరుగు పొరుగు పిల్లల్ని చేర దీసి ఆడించేది. ఆ ఆటలలో, ఆ మాటలలో పరవశించి లోకాన్నే మర్చిపోయే విజ్జిని ఒకరోజు తను తీవ్రంగా గాయపరిచాడు.

ఆ రోజు తను వచ్చేసరికి పొరుగు పిల్లల్ని ముగ్గుర్ని కూర్చోపెట్టుకుని వాళ్ళల్లో తనూ ఒక పసిపిల్లలా మారి బొమ్మల్తో ఆడుకుంటోంది.

తను రావటం చూచి కూడా లేవలేదు. ఇదివరకు తనకోసం గుమ్మంలో నిలబడి ఎదురు తెన్నులు చూచే విజ్జిలో ఇంతమార్పా అనుకున్నానారోజు. పరాయి పిల్లల్తోనే అంత లోకాన్నే మర్చిపోయి పరవశించే విజ్జికి నిజంగా మాతృత్వం లభిస్తే అసలు తనను పూర్తిగా మర్చిపోతుందేమోనన్న అనుమానం మనసులో నల్లని తెరలా ప్రవేశించింది.

విజ్జిలా నాదిసున్నితమైన మనసుకాదు. పిల్లల్ని చూస్తే విజ్జిలా నాలో ఏ భావమూ కలుగదు. అలా అని అసహ్యం అంతకన్నా లేదు. పిల్లలు సుఖాలకు అడ్డు అని అనుకునే వాడ్ని.

ఆ రాత్రి పడుకోబోతున్న విజ్జి భుజాలు పట్టుకుని దగ్గరకు లాక్కుంటూ "విజ్జీ! త్వరగా అమ్మవు కావాలనే కోరికనీలో ఎక్కువగా చోటు చేసుకుంటోంది కదూ!" అన్నాను.

ఆ మాటలకు విజ్జి సిగ్గుతో ముడుచుకుపోలేదు. సహజంగా భర్తనుంచి ఆ మాటల్ని విన్న ప్రతి మగువ సిగ్గుతో మెలికలు తిరుగుతుంది అని నా అభిప్రాయం.

ఒక్క క్షణం నా మనసు అదోలా అయిపోయింది.

కాని విజ్జి మనసు పసిపాపలకోసం ఆరాటపడ్తున్నా, ప్రతి ఒక్కరోజు తన పరిచర్యల విషయంలో చాలా జాగ్రత్తగా మెలిగేది. తన మనసుకు, శరీరాన్కి అశాంతిని కలుగనిచ్చేదికాదు. తనకు ఆవిషయంలోమటుకు ఎంతో తృప్తిగా వుండేది. కాని విజ్జిని పసిపిల్లలమధ్య చూస్తూంటే నన్ను తను నిర్లక్ష్యం చేస్తుందేమోనన్న ఇన్‌ఫీరియారిటీతో బాధ పడేవాణ్ని.

ఉన్నట్లుండి విజ్జి నా మెడచుట్టూ చేతులు వేసి నన్ను పెనవేసుకుపోతూ "అవునండీ! నాకు త్వరగా అమ్మా! అని పిలిపించుకోవాలని వుంది. మీరు నేను అలా పాప చేతులు పట్టుకుని నడిపించుకోవాలని ఎంతో ఆశగావుంది. నా యీ కోరికలు కళ్ళేలులేని గుర్రాల్లా పరుగులు తీస్తూ నన్ను సతమతం చేస్తున్నాయి." అంది విజ్జి వూహాలోకాల్లోకి తేలిపోతూ విజ్జిని కౌగిలిలోకి మరింతగా బిగిస్తూ "లాభంలేదు విజ్జీ! మన ఇద్దరి మధ్యా మరొకరు వస్తే నువ్వు నాకు దూరం అవుతావు అన్నాను.

బలంగా పెనవేసుకున్న నా చేతుల్ని బలవంతంగా తొలగించుకుంటూ "ఛీ" అదేంమాటండీ మరీను ఇంకెపుడూ ఇలాంటి మాటలు అని నన్ను క్షోభపెట్టకండి" అంది కళ్ళల్లో గిర్రున తిప్పురుంటూ.

దూరంగా తొలగిపోతున్న విజ్జిని నా హృదయాన్కి పరవశంగా హత్తుకుంటూ "వద్దు విజ్జీ! నిన్ను విడిచి ఒక్క క్షణం వుండలేను. నాకు నువ్వు నీకు నేనూ చాలు." అన్నాను ఆమె కళ్ళల్లోకి చూస్తూ

"అయితే మీకు నాన్నా అని పిలిపించుకోవా

---

# వంటా వార్పు

(౩౮ వ పేజీ తరువాయి)

పినికి దానిపైవేసి కొంచెము మగ్గనిచ్చి దింపాలి ఇది యెంతో బాగా వుంటుంది

## బంగాళాదుంపలు

బంగాళా దుంపలు బాగుగా వుడికించి దానిపై పొట్టు తీసి తగినంత ముక్కలుగా తరిగి వుంచాలి సరిపడు ఉల్లికారము నూరి ముద్దను ఒక గిన్నెలో వుంచాలి. బాణలీలో నూనె వేసి బాగుగా కాగిన తరువాత ముక్కలువేసి బాగుగా వేగిన తరువాత ముద్దను వేసి బాగుగా కలియబెట్టి, వుల్లి కారం బాగా వేగేవరకుంచి దింపాలి.

## చిక్కుడు

బాగుగా గింజపట్టిన చిక్కుడుకాయలు కోసి ముక్కలుగా తుంపుకొని బాగుగా వుడికిన తరువాత పసుపువేసి వార్చివుంచాలి. దీనిలో వంకాయ ముక్కలుకూడా వేసికొనవచ్చును. తగినంత వుల్లి కారం నూరి బాణలీలో నూనెపోసి కాగిన తరువాత చిక్కుడు ముక్కలు, వంకాయ ముక్కలువేసి బాగుగా నూనెలో మగ్గిన తరువాత ఈ కారంవేసి కలియబెట్టి, బాగుగా కారం వేగువరకు వుంచి దింపాలి, ఇది ఎంతో బాగుంటుంది.

కె. అనంతలక్ష్మి శ్రీ

అనే కోరిక లేదా?" అంది దోషిని ప్రశ్నిస్తున్నట్లుగా.

కొంటెగా నవ్వుతూ "లేదు, నాకు నువ్వుంటే యింకేదీ అక్కర్లేదు" అన్నాను సీరియస్‌గా ముఖం మారుస్తూ.

"ప్చ్! మీ కసలు హృదయమనేదే లేదు నా ఆవేదనను అర్థం చేసుకోరు. కనీసం అర్థం చేసుకోవటానిక్కి ప్రయత్నించరు" అంటూ చివుక్కున లేచి వెళ్ళిపోయింది విజ్జి.

తనకా క్షణంలో విజ్జిమీద చెప్పరాని కోప మొచ్చింది. మొండి పట్టుదలతో భారంగా, ఒక్క రోజంతా మాట్లాడకుండా గడిపాను.

మౌనంగావడుకోబోతున్ననన్నుఆపి,నాగుండెల మీద తల ఆన్చి వెక్కి వెక్కి ఏడుస్తూ "నన్నిలా శిక్షించకండి మాట్లాడకుండా." అంటూ పసిపిల్లలా పెనవేసుకుపోయిన విజ్జి మన స్తత్వాన్ని అర్థం చేసుకోవటం నాకు సాధ్యపడలేదు.

ఎదురుగా లారీ రొదచేస్తూవస్తోంది. గబుక్కున ఈ లోకంలోకి వచ్చాను.

క్షణంలో గండం నుంచి బయటపడ్డానేమో అన్పించింది.

లారీ ప్రక్కనుంచి దూసుకుపోయింది అమిత వేగంగా.

నవ్వుకున్నాను నాలో నేనే.

హఠాత్‌గా భుజంమీద బలంగా చేయిపడింది.

ఎదురుగా రాజారావు.

"మీ మిసెస్‌కు ఎలా వుంది?" అడుగుతున్న రాజారావు కళ్ళల్లో జాలి కన్పించింది నాకు.

బూటుకిందపడ్డ రాయిని కుడికాలితో ముందుకు తోస్తూ, "ఇంకా అలానే వుంది. కండిషన్ ఎప్పటికి మెరుగవుతుందో కనుక్కుందామని డాక్టర్ దగ్గరకు వెళ్తున్నాను."అన్నాను ముందుకు అడుగు వేస్తూ.

"డోంట్‌వర్రీ!ఆవిడ తప్పక కోలుకుంటుంది." అంటూ మెల్లిగా నాకు ధైర్యం చెప్పి సాగిపోయాడు రాజారావు.

మళ్ళీ నడకసాగించిన నన్ను స్మృతులు వెన్నంటుతూనే వున్నాయి.

విజ్జికి ఆరోగ్యం సరిగ్గాలేదని మనస్సంతా తల్లడిల్లిపోయింది. ఆ రోజు రాత్రి విజ్జి తన అనారోగ్య కారణం వివరిస్తూ ఎంతో సంతోషంగా, కళ్ళల్లో వీలి కాంతుల్ని నింపుకుంటూ ఆనందంగా తను తల్లిని కాబోతున్నట్లుగా చెప్పింది. వులిక్కిపడ్డాను నేను.

చిత్రంగా చూసింది విజ్జి.

నా మౌనాన్ని విజ్జి వేరొకలాగా అర్థం చేసుకుంది. "అసలు మీకు ఇష్టమే లేదుకదూ!" అంది కోపంగా.

అంతగా ఆనందించ దగ్గదిగా అన్పించలేదు నాకా క్షణాన, విజ్జి త్వరలో తల్లి కావటం మటుకు నాకిష్టం లేదని చెప్పగలను.

పిల్లలు, సంసారం, ఏడుపులు. అనారోగ్యాలు అంటేనే నాకు చిరాకు. ఎందుకనో ఒక్క విజ్జియే నాకు సర్వస్వంలా భావించేవాడ్ని. ఆ కారణం వల్ల విజ్జి మాతృత్వపు మమకారం నన్ను కదిలించలేకపోయింది.

మాతృత్వపు మమకారం, ఆ ఆనందం, స్త్రీలలో ఎక్కువ గూడు కట్టుకుంటుందని, స్త్రీ సహజమైనకోరిక అవితెలుసుకోలేక విజ్జి మనసును కొద్ది కొద్దిగా గాయపరిచాను.

తను తల్లిని కాబోతున్నానన్న ఆనందం విజ్జిలో నేను ఎక్కువసేపు వుంచలేకపోయాను.

"అబ్బా! అప్పుడే తయారు అయ్యారూ."పూర్ విజ్జీ!అంటూచిరాగ్గాముఖంమార్చాను విజ్జినిమరింత వుడికించాలని.

విజ్జి విశాల నేత్రాలు మరింత పెదల్పయ్యాయి.

అప్పటినుండి నెలలునిండి బారంగ నడుస్తున్న విజ్జిని చూస్తుంటే రోజు రోజుకి నన్ను తను దూరం చేసుకుంటూందని. మానసికంగా నేను విజ్జికి దూరం అవుతున్నానని భ్రమ కలిగేది నాలో ఆ రోజు నొప్పులు ప్రారంభమయ్యాయి.

హాస్పిటల్‌కి వెళ్తూ దేవుడి ముందు నిలబడి ప్రార్థిస్తున్న విజి అమాయకత్వం తనను కదిల్చివేసింది

చేత్తోకుంకుమ తీసుకువచ్చి "బాబుతో నేను చల్లగా ఇల్లు చేరేటట్టుగా దీవించండి." అంటున్న విజ్జి పసిపిల్లలా కన్పించింది నాకాక్షణాన.

ఆప్యాయంగా హృదయానికి ఎదిలంగా చేర్చుకున్నాను. నిండుగా, తృప్తిగా నవ్వింది ఆరోజు విజ్జి అదే ఆఖరుసారి నవ్వటం తనను చూచి. ఆరోజే ఆఖరుగా ఆప్యాయతతో తనను దగ్గరకు చేర్చుకుంది.

ఆ రాత్రికి విజ్జి మమకారాన్ని, మాతృత్వపు అనురాగాన్ని చవిచూడ లేని మృతజీవియై బాబు భూమిమీద పడి తిరిగి మట్టిలో కలసిపోయాడు

ఈ వార్త నా హృదయ నాళాల్ని కత్తులతో కోసినట్లయింది. 'భగవాన్! పర్యవసానం ఎలా వుంటుందో! అనుకున్నాను

విజ్జికి స్పృహ వచ్చాక మెరిసే కళ్ళతో, తాను మాతృమూర్తి నయ్యానన్న గర్వంతో, పుష్పొంగిపోతూ బాబునుచూపమని అడిగిందట. నర్సుల ద్వారా యీ విషయం తెలియపర్చటం ఇష్టంలేని డాక్టర్ స్వయంగా, మెల్లిగా అయిన యిస్తూ బుజ్జగిస్తూ చెప్పటం. విజ్జి విని కెవ్వున కేక పెట్టటం తను అచేతనంగాచింటూనేవున్నాడు.

రెండో రోజు విజ్జిలో మార్పు వచ్చింది.

నిర్జీవంగా నడిచి వెళ్ళిన తనను చూచి పరిహసిస్తున్నట్లుగా నవ్వింది.

"విజ్జీ! ఎలావుంది యిపుడు?" అంటూ చెయ్యి వేయబోయిన తనను విదిల్చి కొట్టింది.

లేని శక్తిని కూడదీసుకుంటూ "పోండి! మీ రసలు నా కళ్ళకె కనబడకుండా వెళ్ళిపోండి. ఛీ! మిమ్మల్ని చూస్తేనే నాకసహ్యం. మీ కసలు హృదయం లేదు." అంటూ గట్టిగా అరుస్తూ స్పృహ కోల్పోయింది.

అలానే నాలుగుసార్లు జరిగింది.మూడురోజుల్లో. ఏమిటిది అంటూ అడిగినదానికి డాక్టర్ సమాధానం "సారీ సార్! ఆవిడకు హిస్టీరియా వచ్చింది. మానసికంగా చాలా బాధపడ్తోంది." అంటుంటే తాను దోషిలా నిలబడ్డాడు.

"నెవర్ మైండ్!"

వెనక్కు తిరుగుతున్న నన్ను మళ్ళీపిలిచిజాలిగా చూస్తూ" కొన్ని రోజులవరకు మీరు ఆవిడ కళ్ళ పడకూడదు." అంది తప్పవిపరిగా అన్నట్లు.

"యస్ డాక్టర్! ష్యూర్!" అంటూ డిస్పెన్సరీ దాటి వచ్చేసాడు తను.

ఏరోజులూ బయటనుంచే విజ్జిని చూడటం నా హృదయాన్ని ముక్కలు చేసుకున్నట్లన్పించింది.

కానీ తప్పదు! దీనికి నేనెంతవరకూ బాధ్యుణ్ణి!

ఏదో అపుడపుడు విజ్జి మామూలు పరిస్థితుల్లో వున్న కొంచెం సమయంలో తనను గురించి అడుగుతున్నదని తెలిసి ఒక రకంగా మనశ్శాంతిని పొందగలిగాడు.

ఇంటికి తీసుకువచ్చాక కూడా విజ్జిలో మార్పు లేదు. ఎన్నాళ్ళు! రోజులు... నెలలు! గడిచిపోసాగాయి.

అయినా విజ్జి కోలుకోలేదు.

డిస్పెన్సరీ దగ్గరికొచ్చాను. ఆలోచనలు ఆగిపోయి స్మృతులు నన్ను ఏకాకిగా వదిలివేసాయి.

లోపలికు నడిచాను

నన్ను చూస్తూనే డాక్టర్ విష్ చేసింది.

నేను చెప్పుకునేదేదో ఆవిడకు చెప్పుకున్నాను. అయినా నా బాధ ఆవిడ తీర్చాల్సింది ఎంత మాత్రమూ కాదని నాకు తెలుసు. కాని చెప్పుకున్నాను

"డోంట్ వర్రీ! ఆవిడది చాలా వీక్ మైండ్. షాక్‌కు తట్టుకోలేకపోయింది. కొన్ని రోజుల్లో ఆవిడ మామూలు స్థితికి వస్తుంది. మరొక ముఖ్యమైన సంగతి, ఆవిడ తిరిగి తల్లి అయే పరిస్థితుల్లో చాలా వుపయోగముంది. విటీజ్ బెటర్!" అంటూడాక్టర్ రహస్యం చెపుతున్నట్లుగాచెప్పింది.

అంత బాధలో నాకు ఫక్కున నవ్వు వచ్చింది. నన్ను చూస్తేనే అసహ్యించుకునే విజ్జిని నేనెలా తల్లిని చేయగలను.

విరాగిలా నవ్వాను.

డాక్టర్ మెల్లిగా జాలిగా చూచి "మీరు అంత వరకు ఈ బాధల్ని కొంచెం ఓర్చుకోవాలి"అంది.

మెల్లిగా బయటకు వచ్చాను అయినా యింకా డాక్టర్ మాటలు చెవుల్లో గింగురుమంటున్నాయి.

"ఇవి బాధలుకావు డాక్టర్! శిక్ష! ఈ శిక్ష స్వయంగా నేనే వేసుకున్నాను. అందుకే అనుభవించక తప్పదు. ఈ శిక్ష వాకే! ఈ శిక్ష నాకే!" పిచ్చిగా నాలో నేనే గొణుక్కున్నాను.